

తానూర్ : బెంబర్ గ్రామంలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



కుంటాల : ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



లోకేశ్వరం : బాగాపూర్‌లో ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు

# బీఆర్ఎస్‌కు అండగా ఉండాలి

- ఇంటింటా నేతల ప్రచారం
- ప్రభుత్వ పథకాలపై అవగాహన
- ఎమ్మెల్యే అభ్యర్థి విఠల్ రెడ్డికి ఓటు వేయాలని విజ్ఞప్తి

బైంసా, నవంబర్ 9 : బైంసాలో గురువారం కుంట ఏరియాలో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కృష్ణ మాట్లాడుతూ పార్టీల కతీతంగా ప్రజలందరూ బీఆర్ఎస్‌కు అండగా నిలవాలన్నారు. బడుగు, బలహీన వర్గాలను దృష్టిలో ఉంచుకొని సీఎం కేసీఆర్ ఎన్నికల మ్యానిఫెస్టోను రూపొందించారని, ఎమ్మెల్యే అభ్యర్థి విఠల్ రెడ్డికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఫారూఖ్ హైమద్, నాయకులు మురళీగౌడ్, విలాస్ గాదేవార్, రమేశ్ మాశెట్టి వార్, కాండ్లి సాయినాథ్, మహేశ్ , ప్రకాశ్, పోశెట్టి, అజీజ్ ఖురేషి, ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.



బైంసా : కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కృష్ణ, నాయకులు

**చుచుంద్‌లో..**

బైంసాటౌన్, నవంబర్ 9 : మండలంలోని చుచుంద్ గ్రామంలో ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి తమ్ముడు మాజీ జడ్పీటీసీ సూర్యకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ అభివృద్ధి, సంక్షేమ పథకా లను వివరించారు. కారు గుర్తుకు ఓటు వేసి విఠల్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. నాయకులు విశ్వనాథ్, మేరాజ్, పోతన్న, ఎంపీటీసీ మాణిక్, సర్పంచ్‌లు బొబ్బిలి శ్రీనివాస్, సతీశ్, సంజీవ్, రాంకుమార్, ముత్యం రెడ్డి, దగ్దే ఈశ్వర్, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.



బైంసాటౌన్ : చుచుంద్‌లో ఇంటింటికి వెళ్లి ఓటును అభ్యర్థిస్తున్న మండల బీఆర్ఎస్ నాయకులు

**విఠల్‌రెడ్డిని గెలిపించాలి**

తానూర్, నవంబర్ 9 : ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి విఠల్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని మాజీ ఎంపీపీ బాశెట్టి రాజన్న పేర్కొన్నారు. బెంబర్, బోరిగాం, బోల్సా గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజన్న మాట్లాడుతూ పేదలకు సంక్షేమ పథకాలను అందించిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. వైస్ ఎంపీపీ జెల్లావార్ చంద్రకాంత్, కోఆప్షన్ సభ్యుడు గోవింద్‌పటేల్, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు చంద్రకాంత్ యాదవ్, సర్పంచ్‌లు పుండ్లిక్, బాలాజీ, బైంసా మార్కెట్ కమిటీ డైరెక్టర్ మేకల దేవీదాస్, బీఆర్ఎస్ నాయకులు బండారే పోశెట్టి, శ్రీనివాస్ రెడ్డి, అఠల్ దేవీదాస్, చుక్కబొట్ల భోజన్న, రోహిదాస్, మౌలాఖాన్, మాధవ్, హన్మండ్లు, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

**కుంటాలలో..**

కుంటాల, నవంబర్ 9 : మండల కేంద్రంలో గురువారం బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం చేపట్టారు. గడపగడపకు మానిఫెస్టోను అందించారు. బీఆర్ఎస్ అభ్యర్థి విఠల్‌రెడ్డికి ఓటు వేయాలని కోరారు. బీఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ దత్తు, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు ముజిగే ప్రవీణ్, రైతు బంధు సమితి అధ్యక్షుడు శంకర్ గౌడ్, ఆత్మ మాజీ చైర్మన్ అశోక్ రెడ్డి, పార్టీ గ్రామ అధ్యక్షుడు సబ్బిడి రాకేశ్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఖదీర్, బీఆర్ఎస్వీ అధ్యక్షుడు ఒడ్నం అనిల్, జాగృతి అధ్యక్షుడు భోగ లక్ష్మణ్, పార్టీ ఉపాధ్యక్షుడు దత్తు, నాయకులు అహ్మద్, దశరథ్, డీ వెంకటేశ్, హైమద్ పాషా, బొంతల పోశెట్టి, గైని సాయికుమార్, చంద్రకాంత్, పురుషోత్తం, అరిగెల శంకర్ కుమ్మరి రమేశ్, శ్రీకర్ రెడ్డి, జుట్ట మహేందర్, పెద్దింటి పోశెట్టి, సదాశివ్, సట్ల వినోద్, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

**బాగాపూర్‌లో..**

లోకేశ్వరం, నవంబర్ 9 : బాగాపూర్ గ్రామంలో గురువారం బీఆర్ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి ముథోల్ బీఆర్ఎస్ అభ్యర్థి విఠల్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఎంపీపీ లలితా భోజన్న, బీఆర్ఎస్ మండల కన్వీనర్ కరిపె శ్యాంసుందర్, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు భుజంగ్ రావు పటేల్, సర్పంచ్‌లు శేఖర్ రెడ్డి, ముత్తాగౌడ్, సాయన్న, నర్సయ్య, ఎల్లన్న, దిగంబర్, నరేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీలు సాగర్, సాయన్న, సుధాకర్ రెడ్డి, ఎంపీటీసీ అనిల్, దత్తు పటేల్, ఏఎంసీ డైరెక్టర్ గంగయ్య, మాజీ సర్పంచ్‌లు దడిగే రవి, గంగన్న, బీఆర్ఎస్ సోషల్ మీడియా మండల కన్వీనర్ బండి ప్రశాంత్, బీఆర్ఎస్ నాయకులు ప్రసాద్, సుధాకర్, అనిల్ లింగా రెడ్డి, బీఆర్ఎస్ పాల్గొన్నారు.



ముథోల్ : మహిళ కు కారు గుర్తు చూపిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

**ముథోల్‌లో..**

ముథోల్, నవంబర్ 9 : వడ్తాల్, విట్టోలి తండా గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మరోసారి కారు గుర్తుకే ఓటు వేసి విఠల్ రెడ్డిని గెలిపించాలని కోరారు. మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు అఫ్రోజ్ ఖాన్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ సురేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ పోతన్న యాదవ్, నగేశ్ పటేల్, మురళి, రవీందర్ రెడ్డి కార్యకర్తలు ఉన్నారు.

## వృద్ధులు, పింఛన్‌దారుల ఆత్మీయ పలకరింపు

కుభీర్, నవంబర్ 9 : రోజు రోజుకు బీఆర్ఎస్ నాయకుల ఇంటింటా ప్రచారంలో ఆసక్తికర ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. ఆయా గ్రామాలకు ఇంటింటా ప్రచారానికి వెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు వృద్ధులు, బీడీ కార్మికులు, ఒంటరి మహిళలు, దివ్యాం గులు ఆత్మీయంగా పలకరిస్తున్నారు. మా ఓటు మా పెద్ద కొడుకు కేసీఆర్‌కే నెల నెలా రూ.2 వేల పింఛన్ కల్పించిన మా దేవుడం టున్నారు. రూ.2 వేలు ఇస్తుండడంతో కొడు కు, కొడలు మమ్ములను బాగా చూసుకుంటున్నారంటూ చెబుతున్నారు. కారు గుర్తుకు ఓటు వేసి సీఎం కేసీఆర్‌కు పట్టం కడుతామని గట్టిగా పేర్కొంటున్నారు. ఆయా గ్రామాల్లో పర్యటిస్తున్న నేపథ్యంలో వృద్ధులు ఫింఛన్ దారులు బీఆర్ఎస్‌పై అభిమానం చూపిస్తుండడంతో నాయకులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

వృద్ధుడితో మాట్లాడుతున్న మహిపాల్‌రెడ్డి



## ఆలయానికి హుండీల విరాళం



హుండీలను అందజేస్తున్న అధికారులు

బాసర, నవంబర్ 9 : బాసర సరస్వతీ అమ్మ వారి ఆలయానికి గురువారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బాసర ఆధ్వర్యంలో రూ. 15వేలు విలువైన రెండు హుండీలను విరాళంగా అందజేశారు. సందర్భంగా అధికారులు, అర్చకులు వారిని సత్కరించి ఆశీర్వచనాలు అందజేశారు. కార్యక్రమంలో లావణ్య, అనిల్, సుశీల్, తదితరులు పాల్గొన్నారు.

## మద్యం పట్టివేత

లోకేశ్వరం, నవంబర్ 9 : లోకేశ్వరం మండలం పంచగుడి గ్రామంలో ప్రతాప్ రెడ్డి అనే వ్యక్తి ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన మద్యాన్ని సోదాలు చేసి గురువారం పట్టుకున్నట్లు ఎస్ఐ సాయికుమార్ తెలిపారు. రూ. 49 వేల విలువైన 45 లీటర్ల మద్యాన్ని స్వాధీనం చేసుకొని అతడిపై కేసు నమోదు చేసినట్లు వివరించారు. ఎన్నికల నిబంధనలు పాటించాలని సూచించారు.



పోలీసులు స్వాధీనం చేసుకున్న మద్యం

## పోస్టల్ బ్యాలెట్‌కు దరఖాస్తులు



దరఖాస్తు చేసుకుంటున్న ఐకేపీ ఉద్యోగులు

నిర్మల్ టౌన్, నవంబర్ 9 : ఈ నెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని వివిధ శాఖల్లో పని చేస్తున్న ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ కోసం భారీగా దరఖాస్తు చేసుకుంటున్నారు. ఉద్యోగులకు ఎన్నికల విధులను కేటాయించడంతో వారు పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకుంటున్నారు.